తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
07 డిసెంబర్ 2024
Follow :

## విద్యార్థినులు వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాముఖ్యతను ఇవ్వాలి

### ఏజీపి వరలక్ష్మి




**మల్దకల్ డిసెంబర్ 6 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన శుక్రవారం ఎవరి మంతు షేప్ పిరీడు కార్యక్రమంలో అమ్మాయిల వ్యక్తిగత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కీర్తన పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్, సంతోష్ పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్, గిరిబాబు ప్రిన్స్ హెల్పింగ్ చిల్డ్రెన్ ఆర్గనైజేషన్లవారి సహాయ సహకారములతో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను,ఎదిగే క్రమంలో ఏర్పడే ఆరోగ్యకర ఇబ్బందులను తెలియజేశారు. విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం వారి యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడుతుందని వ్యక్తిగత ఆరోగ్యము పరిశుభ్రతల గురించి , తీసుకోవాల్సిన ఆహార నియమాలను,చర్యలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సురేష్,గిరిబాబు,సంతోష్ ,కీర్తన పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,శుభ,భాస్కర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మెడలు వంచి హామీలు నెరవేరవెరుస్తాం

### ఇక బిజెపి పొరబాటే
### రాష్ట్రంలో పాలన అదే...పాలకులే మారారు
### చేసింది ఏమీ లేక విమర్శలు
### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ మండిపాటు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం మెడలు వంచుతామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం పాలకులు మారారు కానీ పాలన మారలేదని ధ్వజమెత్తారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీలు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగురావు,జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు మాట్లాడుతు ఆరు గ్యారెంటీ గారడి తో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు రుణమాఫి లేదు,ఏడాది అయినా రైతు బరోసా లేదని,మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు. అలాగే గృహజ్యోతితో మహిళలను మోసం చేశారని,వృద్దులకు చేయూత అందించలేదని, యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందనివిమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ అన్నారు. బి ఆర్ ఎస్,కాంగ్రెస్ దోచుకోవడం లో రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బి ఆర్ ఎస్ కే.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ ఆర్ ట్యాక్స్ చెల్లిస్తున్నదనివిమర్శించారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని ఆడబిడ్డలు ఆక్రందనలు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చేసింది చెప్పుకునేందుకు ఏమి లేక నాడు కేసీఆర్ నేడు రేవంత్ రెడ్డి ప్రధానిపై అసందర్భ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కానీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేసిన గ్యారెంటీ ల పై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సి ఎం నారాయణపేట జిల్లా సొంత నియోజకవర్గంలో ఏమి జరుగుతోంది మీరు ఏమేరకు స్పందించారు అని ప్రశ్నించారు. నిజాయితీ ఉంటే ఒక్క హామినైన అమలు చేశామని గుండెపై చెయ్యి వేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలని డిమాండ్ చేశారు. ఇకనైనా విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు సత్య యాదవ్ పి.రామచంద్రయ్య,రఘు రామయ్య గౌడ్,సిద్ది వెంకట్ రాములు, తిరుపతి రెడ్డి, జి.కే.నర్సింహులు తిరుపతి రెడ్డి,మల్లయ్య,మిర్చివెంకటయ్య,గోపాల్ యాదవ్ ,సాయిబన్న,సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### షి టీం పోలీసు బాల్ రాజు


**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** విద్యార్థులు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షి టీం పోలీసులు బాల్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఆదేశాల మేరకునారాయణపేట జిల్లా కేంద్రంలోని ద్వారక పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా షి టీమ్ పోలీసులు బల రాజు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయి త్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న పిల్లలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురి చేసిన, వేధిస్తున్న ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకో వాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయంలోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును బంగారంలా తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల రాజ్, భరోసా టీం దేవి, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు



## రామచంద్రాపురంలో వైభవంగా.. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

### 37వ షోరూమ్‌ను ప్రారంభోత్సవం చేసిన ప్రముఖ నటి శ్రీలీల



**పటాన్‌చెరు, డిసెంబర్ 6 (జనంసాక్షి) :** అటు సంప్రదాయాన్నీ, ఇటు ఆధునిక జీవనశ్కైలినీ మేళవించి, అన్ని తరాల అభిరుచులనూ ప్రతిబింబించే సరికొత్త వస్త్ర జగత్తును సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 37వ షోరూమ్ రూపంలో పటాన్చెరువు నియోజక వర్గం రామచంద్రాపురంలో శుక్రవారంఆవిష్కరించింది. యువతరం తారామణి కుమారి శ్రీలీల ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి చేశారు. ప్రజలకు అందుబాటులో సౌత్ ఇండియా యాజమన్యం రూ.150 కనీస ధరతో కాస్ట్-టు-కాస్ట్ అమ్మకాలతో తమ ప్రత్యేకతను చాటి చెప్పారు. వివాహాది శుభకార్యాలు మొదలుకుని, ప్రత్యేక పర్వదినాలవరకు అన్ని తరాలను, తరగతులను అలరించే లక్షలాది వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో ఉండటం విశేషం. స్థానికులు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థ డైరెక్టర్ సురేశ్ సీర్ణ, అభినయ్,కేశవ్ లకు స్వాగతం పలికారు. . ఈ సందర్భంగా రామచంద్రపురంవాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికీ పెద్దపీట వేసి, వారి అభిరుచులను అడుగడుగునా ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, షాపింగ్ అనుభూతినీ మీ గృహాలకు ఎంతో చేరువగా తీసుకురావటం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాం అన్నారు.

# శరణు.. శరణు.. శరణు..

## అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగిన అప్పాజీపల్లి

- ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ
- హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పలువురు ప్రముఖులు



### అయ్యవృస్వామి స్తోత్రం

అరుణోదయ సంకాశం నీలకుండల ధారణం
నీలాంబర ధరం దేవం వందేహం బ్రహ్మ నందనం !!
బాప్ బాణం బామస్తే చిన్ముద్రాం దక్షిణతరే విలసత్
కుండల ధరం వందేహం విష్ణు నందనం ఎఎ
వ్యాఘ్రూరూఢం రక్తనేత్రం స్వర్ణమాలా విభూషణం.
సుబీరాలధరం దేవం వందేహం శంభు నందనం //
రంగిణిదణ్యాను భూషణం పూర్ణచంద్ర నిబాననం
కిరాతరూప శాస్తారం వందేహం పొంద్య
నందనం. భూత భేతాళ సం సేవ్యం కాంచనాద్రి
నివాసితం మణికంఠ మితిఖ్యాతం వందేహం శక్తి
సందనం!



**మెదక్ జిల్లా బ్యూరో/ కొల్చారం, డిసెంబర్ 6 (జనం సాక్షి ):** హరిహర పుత్రుడు, మణికంఠుడు శ్రీ అయ్యప్ప. పడిపూజను కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్ గజిని (ఘంటస్వామి), నాయిని అనిరుద్ గౌడ్,( కన్నె స్వామి) ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా, భక్తి శద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఆయన స్వగ్రామం కొల్చారం మండలం అప్పాజిపల్లి గ్రామంలోని తన స్వగృహ ఆవరణలో గణపతి, సుబ్రహ్మణ్యం, ఆయ్యప్ప స్వామి మహాపడిపూజలు నిర్వహించారు. వేద పండితులు, మెదక్ అయ్యప్ప దేవాలయం గురుస్వాములు బీపీ హరిదాస్, వైద్యరాజు మంత్రోచ్ఛరణలు చేయగా, అయ్యప్ప స్వామి ఉత్సవ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భజన బృందం ముత్తంగి నర్సింగరావు పాడిన పాటలు అలరించాయి. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి పడిపూజను గురుస్వాములు టీపీ వంతులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలు పార్టీల రాజకీయ నాయకులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి శరణు ఘోషతో అప్పాజీపల్లి మార్మోగింది. పూజలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్, ఆయా గ్రామాల నాయకులు మన్నె శ్రీనివాస్, చిట్యాల యాదయ్య, బండి రమేష్, గడ్డమీది నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప భజన పాటలు అలరించాయి.















# మనసున్న మారాజు

సాయం కంటే చాలు కరుణతో ముందుకు • ఏ కష్టం ఉన్నా తీర్చే తత్వం.. • యువతకు ఆయనో మహానాయకుడు • ముదిరాజుల ఎదుగుదలకు తపన • పులిమామిడి ట్రస్టుతో అనేక సేవా కార్యక్రమాలు

ఆపదలో ఉన్నవారు అన్నా అంటే.. తానున్నా అని ఆదుకొనే మంచి మనసున్న నాయకుడాయన. పులిమామిడి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేశారు. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆర్థికంగా అండగా నిలిచారు. అందరికీ అందుబాటులో ఉంటూ మనసున్న మారాజుగా వెలుగొందుతున్నారు.. ఆయనే పులిమామిడి రాజు. రాజకీయాల్లోనే కాదు... రాజకీయాల్లోనే కాదు.. సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు. నియోజకవర్గంలో వందలాది మంది పేద బిడ్డల పెండ్లిళ్లకు తన సాయం అందించారు. పేదింటి బిడ్డలకు పెద్దన్నగా నిలిచారు. ఆర్థిక స్థోమతలేని అనేక మంది నిరుపేద పిల్లల హాస్టల్, స్కూల్ ఫీజులు చెల్లించి ఆప్తుడయ్యారు. విదేశీ చదువులు భారమైన విద్యార్థినీవిద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందించారు. వ్యాపార రంగంలో ప్రసిద్ధిగాంచి ఒక నేతగా పులిమామిడి రాజు రాజకీయ అరంగేట్రం చేశారు.

సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 6 (జనంసాక్షి)

### సేవల్లో విధేయుడు..

సమాజ సేవ అందరూ చేయాలనుకుంటారు. కానీ ఆచరణలో కొద్ది మంది మాత్రమే సఫలం అవుతారు. అలాంటి వారిలో సదాశివపేట పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, పిఎం ఆర్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్, సదాశివపేట పురపాలక సంఘం కౌన్సిలర్ పులిమామిడి రాజు ముందువరుసలో ఉంటారు. సమాజంలో ఏదైనా సేవ చేయాలనే తపన ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది, ఆధ్యాత్మిక భావాలు మెండుగా ఉన్న పులిమామిడి రాజు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తనకు తోచినంత సహాయం చేస్తున్నారు. ఆలయ నిర్మాణాలు అలాగే దేవతామూర్తుల విగ్రహాలు ఏర్పాటుకు సహాయం కావాలని ఎవరైనా తన వద్దకు వస్తే తనకు తోచినంత సహాయం చేయడంతో ప్రశంసలు అందుకుంటున్నారు. సదాశివపేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్లో కూర్చోవ దానికి కుర్చీలు లేక మహిళలు, వికలాంగులు బస్సు వచ్చే వరకు నిలబడే ఉండాల్సిన పరిస్థితి గమనించి లక్ష నలభై వేలు తన సొంత నిధులతో బస్టాండ్ లో స్టీల్ కుర్చీలు ఏర్పాటు చేశారు. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా తాను సంపాదించిన సంపాదనలో అధిక శాతం సమాజానికి ఇస్తుండడం అద్భుత విషయం.





### మనసున్న మా 'రాజు'

సేవ కార్యక్రమాల్లో ముందు.. యువత మెచ్చిన నాయకుడు.. మహిళలు పెద్దన్న.. వృద్ధులకు అండగా ఉంటూ ఆశీస్సులు పొందుతున్న వ్యక్తి.. మనసున్న మా రాజుగా పులి మామిడి రాజు సేవలందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎటుచూసినా.. ఏ గ్రామానికి వెళ్లినా కనిపించేవి పులిమామిడి రాజు సేవ కార్యక్రమాలే, సంగారెడ్డి నియోజక వర్గంలో గ్రామగ్రామాన ఆయన అందజేసిన సేవలే.. ఆర్థిక సాయాలే అగుపిస్తాయి. నిరుపేదలు ఏ శుభకార్యం పెట్టుకున్నా పులిమామిడి రాజు ఆశీస్సులు ఉండాల్సిందే. సాధారణ కౌన్సిలర్ గా సదాశివపేటలో గెలిచిన పులిమామిడి రాజు సేవా కార్యక్రమాలు, మంచి పనులు అంచెలంచెలుగా నియోజకవర్గం మొత్తం ఖ్యాతి గడించాయి. సాయం కోసం ఎవరూ ఆయన గడప తొక్కినా.. ఖాళీగా చేయరు అనే కీర్తి ఆయన సొంతం. సామాజిక సేవలో తనదైన ముద్ర వేసుకున్నారు పులిమామిడి రాజు.

### పీఎంఆర్ ట్రస్టుతో సేవలు

కుల మతాలకు అతీతంగా దాన, ధర్మాలు, మహిళల సంక్షేమానికి పాటుపడుతున్న వైనం. యువతులకు ఉచిత కుట్టు శిక్షణతో ప్రోత్సహం, సర్కారు పాఠశాలలకు మెరుగైన వసతుల కల్పన వృద్ధులకు ఆర్థిక సాయంతో ఆసరా. నిరుపేద గృహాలకు ఆర్థిక సాయాలు, క్రీడాకారులకు క్రీడా పోటీలతో వెన్నుదన్ను అంతిమయాత్రకు ఉచిత వైకుంఠ రథం అందజేత. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలతో నిరుపేదల ఆకలి తీరుస్తు న్నాడు. చలివేంద్రాల ఏర్పాటుతో ప్రయాణి కుల దాహం తీరుస్తున్న వైనం. సదాశివపేట ప్రజలకు తలలో నాలుకగా పులిమామిడి రాజు పేరు మారింది. సంగారెడ్డి నియోజక వర్గంలో పీఎంఆర్ ద్వారా విస్తరిస్తున్నాడు. పట్టణాల్లో, గ్రామాల్లో పిఎంఆర్ డెవలపర్స్ సేవా కార్యక్రమాలతో ఆపదలో భరోసా కల్పిస్తూ సామాజిక కార్యక్రమాల్లో తనకంటు ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

### రాజకీయంగా సేవ చేయడమే లక్ష్యంగా..

రాజకీయంగా సేవ చేయడమే లక్ష్యంగా పులిమామిడి రాజు ముందుకు వెళ్తున్నారు. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ నుంచి ఏకంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయంగా అప్పటి పరిస్థితుల పరంగా గెలవలేక పోయినప్పటికీ జిల్లావ్యాప్తంగా పులిమామిడి రాజు గుర్తింపు పొందారు. రాజకీయాల్లో తనదైన ముద్రతో ప్రజలకు సేవ చేయాలనే పట్టుదలతో ఉన్నారు. అవకాశం వస్తే, ప్రజల ఆశీర్వాదం ఉంటే మరోసారి సంగారెడ్డి అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి తన సత్తా నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.






## సదాశివపేటలో బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



సదాశివపేట (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి బయలు దేరుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను సదాశివపేటలో పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన తీరుకు నిరసనగా నేడు అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమా నికి వెళ్లకుండా అడ్డుకోవడం ఆ ప్రజాస్వామి కమన్నారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమ, దుర్మార్గపు పాలన నడుస్తుందని, ప్రభుత్వ అసమర్థతను, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టుల పేరుతో గొంతు నొక్కాలని చూస్తుందన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని, ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి




వనపర్తి టౌన్ డిసెంబర్ 06 (జనంసాక్షి) : సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పట్టణ కమిటీ కార్యదర్శి జె రమేష్, సిపిఐ జిల్లా నేతలు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్, చందు, పృథ్వినాదం, జయమ్మ, భూమిక మాట్లాడారు. లక్ష్మీనారాయణ, రమణ, శ్రీదేవి, రాముడు తదితరులు పాల్గొన్నారు.



చిలప్ చేడ్/డిసెంబర్/జనంసాక్షి : చిలప్ చేడ్ మండల కేంద్రంలో స్థానిక సబ్ ఇన్స్ పెక్టర్ నర్సింలు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నరేష్ కుమార్ మరియు ఇతర కులసంఘాలు వివిద పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంబేత్కర్ యువజన సంఘ నాయకులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పండరి మాజీ ఉపసర్పంచ్ హన్మంతు,సంఘ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్, చెన్నయ్య,ప్రకాష్,ఇతర నాయకులు పాల్గొన్నారు .

## వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా మల్లేశం చారి



వెల్దుర్తి డిసెంబర్ 6 జనం సాక్షి : వెల్దు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా హౌస్ల మల్లేశం చారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలపడం జరిగింది ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను పట్టణ అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కృషికి ఎనలేని కృషి చేస్తారని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు

## అంబేద్కర్ 68 వ 'వర్ధంతి' సందర్భంగా నివాళులు



సంగారెడ్డి, డిసెంబర్ 06 ( జనం సాక్షి) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కింది బజార్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో , అంబేద్కర్ భవనంలో కూడా ఘనంగా నివాళులు అర్పించిన వివిధ దళిత సంఘాల నాయకులు పెద్దలు బి.నాగయ్య, పి.రామారావు, మొగులయ్య, కొండాపురం జగన్, పంబల్ల దుర్గాప్రసాద్, బి.అశోక్ కుమార్, మన్నెసాగర్, నందకిషోర్, జోగ్యాల రాజు, హనుమంత్ రామ్ జోషి, రాజేంద్ర నాయక్, మల్లేశం, సురేష్, ఉదయ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ హౌస్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్



సదాశివపేట డిసెంబర్ 6(జనం సాక్షి) : పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలను అమ్ముతున్న స్వీట్ హౌస్, బేకరీ లలో తనిఖీలు నిర్వహించి, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సదాశివపేట పురపాలక సంఘంలో కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఉమా కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలను నమ్ముతున్న స్వీట్ హౌస్, మిత్రులను వెంటనే తనిఖీ లు చేపట్టి చర్యలు తీసుకొని, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే విధంగా చూడాలని, ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సదాశివపేట మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగింది అని తెలిపారు. జిల్లా ఆహార కల్తీ నిరోధక అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించాలని కోరారు. స్వయాన ఆరోగ్యశాఖ మంత్రి చెప్పిన అధికారులు తనిఖీలు చేయడంలో మీన వేషాలు వేయడం సరికాదని, వెంటనే అధికారులు ఆఫీస్ లు వేడి తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ప్రశాంత్, నీలం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాదుల పవన్ కుమార్



నంగునూర్ డిసెంబర్ 6( జనం సాక్షి) : యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సిద్దిపేట యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా ఎన్నికైన సాదుల పవన్ కుమార్ ను జిల్లా పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ సన్మానించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలిచినానాయకులకుఅభినందించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, కాంగ్రెస్ పార్టీలో యువత ప్రాధాన్యత ఇవ్వాలని, పార్టీ పటిష్టం చేయాలని గౌరవనీయులు రాజీవ్ గాంధీ భావిస్తున్నారని తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించడం, ప్రతి విషయంలో పారదర్శకంగా వ్యవహరించడతో యువత కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తోందన్నారు.ఎన్నికల సమయంలో రేవంత్ అన్న ఇచ్చిన మాటప్రకారంనిరుద్యోగులు, యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తున్నారని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తూ.. షెడ్యూల్ ప్రకారం నియామకాలను చేపడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీకేదక్కుతుందని పవన్ కుమార్ అన్నారు. తన గెలుపునకు సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకుధన్యవాదాలు తెలిపారు.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మాగనూర్ డిసెంబర్ 06 (జనం సాక్షి): మాగనూర్ మండలంలోని కొల్పూర్ గ్రామంలో శుక్రవారం కావలి నరసింహ లావణ్యల వివాహానికి హాజరై నూతన వధూవరులను మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నాయకులు శివరాం రెడ్డి పాల్గొన్నారు.

## బాబా సాహెబ్‌కు ఘన నివాళి



న్యాల్ కల్, డిసెంబర్ 06, (జనం సాక్షి) : రాజ్యాంగ నిర్మాత, బౌద్ధ ధర్మ పునరుద్ధరణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు భాజపా శ్రేణులు ఘన నివాళి అర్పించారు. శుక్రవారం బాబా సాహెబ్ వర్ధంతి సందర్భంగా మండలంలోని హద్నూర్ గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ఘన నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓంకార్ వడ్డీ, శ్రేణులు మల్లేష్, వీరారెడ్డి, వీరన్న, సంతోష్ రెడ్డి, శ్యామ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడిగా పాము రాజశేఖర్



వీపనగండ్ల, డిసెంబర్ 7 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాము రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నన్ను మరోసారి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతు సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం చాలా సంతోషకరమని అన్నారు.ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే అమలు పరుస్తున్న జూపల్లి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు రైతు భరోసా,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని ఇలాంటి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు 52,000 ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, వై.యస్ వెంకటయ్య, కావలి మహేష్, గోపి,రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శివకుమార్ గౌడ్ సామాజిక సేవాలు అభినందనీయం



**శివ్వంపేట, డిసెంబర్ 6 జనంసాక్షి :**

సంపాదనలో కొంత భాగాన్ని ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించినప్పుడే తనకు నిజమైన సంతృప్తి లభిస్తుందని ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శివ్వంపేట మండలం పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విశ్వశ్రీల చాంబర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం శివకుమార్ గౌడ్ 105 మంది విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ తాన చిన్నతనంలో తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఈరోజు ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులందరూ బాగా చదువుకుంటూ వారి యొక్క గమ్యస్థానం గుర్తించి దానిని చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు స్వెటర్ల పంపిణీకి తెలుగు ఉపాధ్యాయులు వామన శర్మ కూడా తన వంతు సహకారం అందించడం ఎంతో అభినందనీయం అని ఉద్బోధించారు. స్వెటర్లు అందజేసిన హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ కు విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నా నాయక్, జగదీశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట



**మల్దకల్ డిసెంబర్ 6 (జనంసాక్షి) :** మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని తంబిహళ్లి పీఠాధిపతులు శ్రీ విద్యా సింధు మాధవ తీర్థ స్వామి చేతులమీదుగా శుక్రవారం ఉదయం నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య విగ్రహ దాత పట్వారి ప్రహ్లాద రావు దంపతులు భక్త ప్రహ్లాద స్వామి విగ్రహాన్ని అందజేయగా భక్త ప్రహల్లాద,నాగ ప్రతిష్టలను స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా రంగనాథ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెూమము పూర్ణాహుతి కార్యక్రమాన్ని స్వామీజీ నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,పట్వారి అరవిందరావు,శశాంకదాస్, రమేష్ ఆచారి, మధుసూదనాచారి, బాబురావు,సౌమేంద్ర, నాగరాజు శర్మ, నరసింహస్వామి అర్చకులు నామాల కృష్ణ,నామాల వినోద్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లెల్ల మాజీ సర్పంచ్



**కల్వకుర్తి (జనంసాక్షి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామనికి చెందిన గుమ్మ కొండా రాములు అకస్మాత్తుగా మరణించాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య రాములమ్మ కు 17000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్,గుమ్మ కొండా రాజు,చిక్కొండ అంజనేయులు,ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, గుమ్మ కొండా వినయ్ , గుమ్మ కొండ ఎట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ సేవలు అజరామరం

### ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి

**పెబ్బేరు డిసెంబర్ 6 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అజరామరం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి కొనియాడారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు కొనేయాడుతూ గొప్ప మహానుభావుడని, రాజ్యాంగాన్ని రచించి సమాన హక్కులు కల్పించిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాసగౌడ్ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ నాయకులు బుర్ర మోని రాము లు యాదవ్ యుగేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు రాజేష్ చిరంజీవి చంద్రయ్య వెంకటేశ్ కే రాములు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని మనం రక్షించుకుంటే రాజ్యాంగం మనల్ని రక్షిస్తుంది

### ప్రజాకవి జయరాజ్

**వీపనగండ్ల, డిసెంబర్ 7 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు, యువకుల మీద ఉందని రాజ్యాంగాన్ని మనం రక్షించుకుంటే రాజ్యాంగం మనల్ని రక్షిస్తుందని ప్రజా కవి శ్రీ జయరాజు అన్నారు. తెల్లరాళ్లపల్లి గ్రామంలోని లిటిల్ స్టార్స్ ఉన్నత ప్రైవేట్ పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా గురువారం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని విద్యార్థులు స్ఫూర్తిదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, ప్రకృతి ప్రేమికుడు, అభ్యుదయ వాది జయరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల విద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. అంబేద్కర్ జ్ఞానాన్ని బోధించారు ఇదే స్ఫూర్తితో భారతదేశాన్ని జ్ఞాన భారతదేశం గా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి అవని శ్రీ, హైకోర్టు న్యాయవాది విప్లవ కుమార్, ప్రముఖ కవి సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ది పోలీస్ శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖర్ యాదవ్,దయ్యపు మురళి, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**ఉర్కొండ డిసెంబర్ 06 ( జనం సాక్షి) :** మండల కేంద్రంలో భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య, వీరస్వామి, జంగయ్య, కృష్ణయ్య, కొమ్ము శీను, ప్రసాద్, మల్లేష్, తాడెం చిన్నా, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో రేషన్ బియ్యం పట్టివేత




**చారకొండ, డిసెంబరు 6 (జనంసాక్షి)** అక్రమంగా అశోక్ లీలాండ్ వాహనంలో దేవరకొండ నుంచి కల్వకుర్తికి అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సమాచారం మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఐ శంషుద్దీన్ ఆధ్వర్యంలో పట్టుకొన్నారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి వాహనాన్ని స్వాధీనం చేసునికొని డ్రైవర్ రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## యువజన విభాగం నాయకులను సన్మానించిన డిఎన్ఆర్



**ఉర్కొండ డిసెంబర్ 06 ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని డిఎన్ఆర్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఉర్కొండ కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజా ఆదినారాయణ, జడ్చర్ల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మాసుం లను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, నాయకులు మనోహర్ రెడ్డి, అరిఫ్, వహీద్, భాస్కర్, రవి, రాజు, రఫీక్, దయాకర్, మధు రెడ్డి, అఖిల్, కొండల్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## చెట్లతోనే మనిషి మనుగడ : రాఘువేందర్ చారి



**మాగనూర్ డిసెంబర్ 6 (జనం సాక్షి):** మనిషి మనుగడ చెట్లతోనే ముడిపడి ఉందని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ చారి అన్నారు. శుక్రవారం మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్త్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న చెట్లలో ఒక చెట్టుని ఎన్నుకొని తల్లి చెట్టుగా ఆవిష్కరణ చేశారు. ఆచెట్టుకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లనుపెంచి ప్రకృతిని కాపాడుకుందామని పిలుపు నిచ్చారు. ప్రకృతి ప్రతిజ్ఞ చేయించి చెట్ల వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ,పిడి రాకేష్ శర్మ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**సిద్దిపేట సోషల్ మీడియా ఇంచార్జ్ ఆకుపత్తిని రాము**

**ఎమర్జెన్సీ రోజులనీ గుర్తుకు తెస్తూన్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన**



**నంగునూరు డిసెంబర్ 6 (జనం సాక్షి) :** అబద్దాలతో అధికారంలోకి వచ్చి ప్రజా పాలన పేరుతో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై, నాయకులపై, కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్న నియంత రేవంత్ రెడ్డి పై విరుచుక పడ్డ సిద్దిపేట బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియాఇంచార్జి ఆకుబత్తిని రాము విద్యార్థి నాయకుడు దాసరి రమేష్, యువజన నాయకుడు ఏలేటి అనిల్ రెడ్డి నంగునూర్ మండల కేంద్రం లో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అవినీతి, అక్రమాలపై గొంతెత్తుతున్న ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతిని ధులపై అక్రమ కేసులు పెట్టి అణచివేసే కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ వెంటనే విరమించుకోవాలి అని బిఆర్ఎస్ ఎమ్ ఎల్ ఏ లపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా,గృహ నిర్బంధాలకు పాల్పడినా సరే ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలపై చీల్చి చెండాడుతూనే ఉంటామన్నారు.

# ఫోటో కవరేజ్‌కి వెళ్తే అడ్డుకుంటారా..!

- పోలీసుల వైఖరి మారకుంటే ప్రతిఘటిస్తాం
- జోగిపేట సీఐపై చర్యలు తీసుకోవాల్సిందే!
- జిల్లా కలెక్టర్, ఎస్పీకి టియుడబ్ల్యూజే వినతి పత్రం
- టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 6 (జనంసాక్షి) :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటనలో ఫోటో కవరేజ్ కోసం వెళ్లిన ఫోటో జర్నలిస్టులను అడ్డుకోవడం ఏమిటని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి ప్రశ్నించారు. వెలుగు జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్ పై, ఇతర పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూ జే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ సూచన మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా టీయుడబ్ల్యూజే-(ఐజేయు) అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లా పౌరసంబంధాల అధికారి పిలుపుమేరకే జిల్లా కేంద్రం నుంచి జోగిపేట అలాగే ఇతర ప్రాంతాల నుంచి మంత్రి పర్యటనను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు తరలి వెళ్లారని ఆయన అన్నారు. అయితే ఫోటో జర్నలిస్టులు ఫోటోలు తీస్తున్నప్పుడు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారని ఇదంతా వీడియోలో స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణ ఎంతగా నచ్చ చెప్పినప్పటికీ వినిపించుకోకుండా బయటికి తీసుకెళ్లండి అంటూ హుకుం జారీ చేయడం జరిగిందన్నారు. జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ ఆధ్వర్యంలో తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీని కలిసినప్పుడు జిల్లా కలెక్టర్ ను కలిసినప్పుడు కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశా మని ఆయన వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ జోగిపేట సీఐ వైఖరిని తీవ్రంగా ఖండించారు. సమావేశంలో మరికొందరు జర్నలిస్టుల పట్ల కూడా డిఎస్పీ, సిఐలు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, రాష్ట్ర నాయకుడు అన్వర్, టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకులు మసూద్ ఖాన్, రవి, ఈనాడు శీను,పాండు, డేవిడ్ దండు ప్రభు, సత్య నారాయణ, యాదగిరి, సతీష్ మురళి, కృష్ణ, పాల్గొన్నారు.



# భారతరత్న అంబేద్కర్‌కు మాజీ ఎమ్మెల్యే ఘన నివాళి




**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 6 (జనం సాక్షి ) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వట్పల్లి మండలంలోని పోతులబోగూడ గ్రామంలో శుక్రవారం ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, నాయకులు రాహుల్ కిరణ్ చంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం రచించి దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్కార్ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ కేసులు



**సిద్దిపేట టౌన్ డిసెంబర్ 06 (జనం సాక్షి )** బీఆర్ఎస్ పార్టీ అంటేనే కాంగ్రెస్ సర్కార్ భయపడి పోతుందని సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దరిపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున ఆదాబ్ మెహిజ్,గంధం రాజు యాదవ్ లతో కలిసి మాట్లాడుతూ అక్రమంగా బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ పాలన అంటే నిర్భంద పాలన అని కాంగ్రెస పార్టీ మరోసారి రుజువు చేసిందన్నారు అలాగే కాంగ్రెస్ నేత దేశమంతా చేతిలో రాజ్యాంగం పట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అంటూంటే కాంగ్రెస్ పాలిత తెలంగాణలోనే ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందన్నారు.ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన సరే తప్పకుండా కాంగ్రెస్ తప్పిదాలను, వారి అక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని స్పష్టం చేశారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి హరీష్ రావు మీద అక్రమ కేసు బనాయించవద్దని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఎలాగైనా అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి చర్యలకు పూనుకుందని తెలిపారు. ప్రజా పాలన అంటూ విజయోత్సవాలు చేస్తూ ప్రతిపక్షాల నేతలను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు

# నాగల్గిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సచిన్ పటేల్



**నాగల్గిద్ద డిసెంబర్ 06 (జనంసాక్షి) :** నాగల్గిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సచిన్ పటేల్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో 1184 ఓట్ల మెజారిటీతో గణ విజయం సాధించారు. ఈ సందర్భంగా సచిన్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను యువకులకు వివరించి చైతన్య పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబందించిన యువతను గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అమలు చేసి రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ దగ్గర అయిందన్నారు. నారాయణఖేడ్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యేడాక్టర్ పట్లలో సంజీవరెడ్డి సహకారంతో యువతకు కాంగ్రెస్ పథకాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

# అంబేద్కర్‌కు డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి నివాళి



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 6( జనం సాక్షి) :** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కు డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవల్ని :కొనియాడారు. బిఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని అన్నారు. రాజ్యాంగం రచించిన మహనీయుని బాటలో అందరూ నడవాలని పిలుపునిచ్చారు.



# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళి

**సిద్దిపేటటౌన్, డిసెంబర్ 06 (జనంసాక్షి)** న్యాయవాదుల సంఘం సిద్దిపేట ఆధ్వర్యంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. జనార్ధన్‌రెడ్డి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కాంతారావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ముదిరాజ్, కోశాధికారి కర్రోల్ల బాబు, మహిళా రిప్రెసెంటేటివ్ కే.సూర్యకళ సీనియర్ న్యాయవాదులు చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ నాయిని బాలయ్య, తుంగ కనకయ్య, ఏ.బాపూరావు, ఆత్మ రాములు, మల్లికార్జున్, ఆదినారాయణ యాదవ్, కమాలుద్దీన్, బాబు, సాగర్, మహిళా న్యాయవాదులులావణ్య,అనురాధ నివాళులర్పించారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలు






**మునిపల్లి డిసెంబర్ 6 (జనం సాక్షి ) :** ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు బిఆర్ఎస్ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతురు శశికుమార్ హాజరై శాలువా పూలమాలతో సత్కరించి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ ఆందోల్ ఎమ్మెల్యే గా ఐదు సంవత్సరాలపాటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు.ఆందోల్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేశాడని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ యువత నాయకులు యం. ఆనంద్ రావు, నాయకులు బండారి పాండు, గొర్రెగట్టు విట్టల్, విజయ్ కుమార్, కలాలి నాగరాజు గౌడ్ లు ఉన్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

**జి.కె ఆర్కిటెక్చర్ ఇంజనీర్ కార్యాలయం ప్రారంభం**
**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు**



**సదాశివపేట డిసెంబర్ 6(జనం సాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగాలపై దృష్టి పెట్టకుండా యువత వ్యాపార రంగంలో రాణించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి సూచించారు. పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కన, శ్రీ మణి కంఠ షోరూం ముందు నూతనంగా ఏర్పాటు చేసిన జి కే ఆర్కిటెక్ షాప్ ను శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులిమామిడి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని అన్నారు. రెడ్డి మేస్త్రి చిన్న కుమారుడైన గణేష్ కుమార్ ఇంటి గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ ప్లాన్స్, డిజైనింగ్, స్ట్రక్చర్, ఆర్కిటెక్, ఇంటీరియర్ అండ్ వెలివేషన్ కు సంబంధించిన కోర్సును లండన్లో పరిపూర్ణంగా నేర్చుకొని, ప్రస్తుతం సదాశివపేట పట్టణ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు తమ యొక్క సేవలను అందించాలన్న లక్ష్యంతో జి. కె ఆర్కిటెక్ ఇంజనీరింగ్ ఆఫీసును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు . కార్యక్రమంలో మద్దికుంట మాజీ సర్పంచ్ ఆరిఫ్, రాజు, బోడగామ నాగభూషణం, బాంచ సతీష్, తాలెల్మ రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన అంగన్వాడి కార్యకర్తకు ఆర్థిక సాయం



**న్యాల్‌కల్, డిసెంబర్ 06, (జనం సాక్షి) :** అనారోగ్యంతో మృత్యువాత పడ్డ అంగన్వాడి కార్యకర్తకు జహీరాబాద్ డివిజన్ సిడిపిఓ అంజమ్మ రూ:20 వెల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సిడిపిఓ, మండల పర్యవేక్షకులు అనిత, రాధమ్మలు శుక్రవారం న్యాల్ కల్ లో మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించి నివాళులర్పించారు. వృత్తిని ఎంతో దైవంగా భావిస్తూ సేవలు చేసేదని గుర్తు చేశారు. ఓవైపు అనారోగ్యంతో అవస్థలు పడుతున్న గురువారం సైతం విధుల్లో ఉండి తీవ్ర అస్వస్థకు గురి కావడం, బీదర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం చాలా బాధాకరమని వాపోయారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, పలువురు ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు సిద్ధి లింగయ్య స్వామి, గిరీష్ రావు జోషి, సతీష్ కుమార్ కులకర్ని, తదితరులు హాజరై నివాళులర్పించిన అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**చారకొండ , డిసెంబర్ 6 (జనంసాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, చారకొండ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడలో నేటి యువత పయనించి ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని చెప్పారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, నేతలు కొమ్ము మహేష్ , ఉదయ్, మురళి ,విజయ్ , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 68వ వర్ధంతి



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్, బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల అన్నమ్మ కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.

# అనారోగ్యంతో మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త



**న్యాల్ కల్, డిసెంబర్ 06, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ అంగన్వాడి కార్యకర్త మృతి చెందారు. స్వగ్రామం న్యాల్ కల్ కు చెందిన అంగన్వాడి కార్యకర్త సునంద కులకర్ణి (52) కొన్ని మాసాలుగా తీవ్ర అనారోగ్యంతో సతమతమవుతున్నారు. గురువారం కేంద్రాన్ని కొనసాగించిన అనంతరం అస్వస్థకు గురి కావడంతో బీదర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం స్వగ్రామం న్యాల్ కల్ లో అంత్యక్రియలు నిర్వహించారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



**నర్వ (జనంసాక్షి) :** నర్వ మండల పరిధిలో శ్రీపురం గ్రామంలో నిన్న భారత దిక్సూచి,రాజ్యాంగ నిర్మాత భవి తరాల ఆశజ్యోతి భారతరత్న అవార్డు గ్రహిత అయినా డాక్టర్.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా గ్రామస్తులు,సంఘ నాయకులు మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్బంగా గ్రామ అంబేద్కర్ సంఘం ప్రసిడెంట్ లిక్కి చంద్రశేకర్ మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లోనడవాలని ఆశయాసాదనకు అందరు కృషి చేయాలనీ సూచించారు.ఈకార్యక్రమంలో సి రామకృష్ణ రెడ్డి,గోపాల్ భాస్కర్ సురేందర్ కిరణ్ రత్నాకర్ తదితరులు సంఘం యువకులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**పెబ్బేరు డిసెంబర్ 6 (జనం సాక్షి) :** పెబ్బేరు పరిధిలో ఉన్న అంబేద్కర్ ఏరియా లెవెల్ ఫెడరేషన్ మహిళ సంఘం లీడర్లను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. సంఘానికి నూతనంగా గుర్రంగడ్డ వసంత అధ్యక్షురాలుగా, గంధం లలితమ్మ కార్యదర్శిగా, వట్టి ఉమా కోశాధికారి గా ఎన్నుకున్నారు. గతంలో లీడర్లుగా పనిచేసిన ఇరవై సంవత్సరాలుగా ఉన్నందుకే లీడర్ల ను మార్పు చేశారు. ఎన్నికైన మహిళలను శాలువా పూలమాలతో సన్మానిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు సంఘం లీడర్లను అభినందించారు.



# శ్రీ ఆదిశిలా క్షేత్ర చరితామృతం పుస్తకావిష్కరణ

**మల్దకల్ డిసెంబర్ 6(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఆది శిలా క్షేత్ర చరితామృతం పుస్తకాన్ని తంబిహల్లి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యా సింధు మాధవ తీర్థ స్వామి ఆవిష్కరించారు. శ్రీ తిమ్మప్ప స్వామి చరిత్రను పుస్తకాన్ని ప్రచురించిన తెలంగాణ వాల్మీకి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రేపల్లె కృష్ణా వాల్మీకి దంపతులను స్వామీజీ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మదుసునాచార్యులు, నాగరాజు శర్మ,పట్వారి అరవిందరావు,బాబురావు మాణిక్య రెడ్డి,మనోహర్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 68వ వర్ధంతి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన నారాయణపేట అంబేద్కర్ సంఘం నాయకులు. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి,రక్షణ,నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్" గా గుర్తించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశప్ప శరణప్ప సత్యనారాయణ లక్ష్మణ్ కృష్ణ బుల్లెట్ రాజు సూర్యకాంత్ వెంకటేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత నల్గొండ సంతోష్ దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు లింగం తదితరులు పాల్గొన్నారు

# చంద్రాయన్‌పల్లిలో నివాళి



**చారకొండ, డిసెంబర్ 6 (జనంసాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రాయన్ పల్లి లో వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పల్లె వెంకటయ్య, గడ్డమీది శ్రీను, కొత్ర సురేష్, గడ్డమీది వెంకటేష్,కోత్ర లింగయ్య కోమ్మగోని బాలస్వామి, కందుకూరి శంకరయ్య, కందుకూరి ప్రసాద్,ఎర్ర రంజిత్ కుమార్ కొత్ర సాయి, కొత్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలకు నోటీసులు

**సదాశివపేట డిసెంబర్ 6(జనం సాక్షి) :**

ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాల పై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలను,ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండల విద్యాధికారి శంకర్ తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా సిద్దాపూర్ కాలనీలో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల పేరు మీద రిజిస్టర్ అయిన పాఠశాల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలగా పేరు మార్చి నడపబడుతుందని ,ఇటీవల వార్తా పత్రికలో వచ్చిన సమాచారం మేరకు పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని ఎంఈఓ అన్నారు. ఇదివరకే పాఠశాలకు



షోకాజ్ నోటీసులు ఇచ్చినా యధావిధిగా శ్రీ చైతన్య పాఠశాల పేరు మీద నడపబడుతుందని తెలుసుకొని, పాఠశాలలో గల బోర్డులపై, ఫ్లెక్సీలపై,బస్సులపై నోటుబుక్స్ పై శ్రీ చైతన్య పేరును తొలగించడం జరిగిందని, మరొకసారి షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. మార్పు రాని ఎడల జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశం మేరకు పాఠశాలను పూర్తిగా సీజ్ చేయడం జరుగుతుందని ఎంఈఓ ఎస్.శంకర్ హెచ్చరించారు .ఇదే విధంగా సదాశివపేట మండలంలో గల ఇతర ఏ ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ నిర్దేశించిన పాఠశాలల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## అంబేద్కర్‌కు మక్తల్ ఎమ్మెల్యే నివాళి

**మఖ్తల్ డిసెంబర్ 06 (జనంసాక్షి) :** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హజరారయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృధ్విరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, ఉపాధ్యక్షులు వెంకటేష్, మాజీ అధ్యక్షులు పాలప్ప, దత్తాత్రేయ న్యాయవాది, మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తూప్రాన్ డిసెంబర్ 6 (జనంసాక్షి) :** అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి తూప్రాన్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖ నాయకులు అంబేద్కర్ సంఘం సంఘ సభ్యులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ తూప్రాన్ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మామిండ్ల కృష్ణ ఎస్ఐ శివానందం కౌన్సిలర్లు మామిడి వెంకటేశం బైరం సత్య లింగం పల్లెల రవి కిషోలం గౌడ్ రఘుపతి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు సర్గల నర్సింగ్ రావు అనిల్ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ ఏర్పుల లక్ష్మణ్ సామల అశోక్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సరుకల రాములు సత్యనారాయణదళిత సంఘాల నాయకులు కోరబోయిన ప్రవీణ్ కుమార్ పర్సా ప్రభాకర్ గుర్రం రాములు ఆంజనేయులు పోచందర్ దొంతి రాజు ఏర్పుల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

## పీఏసీఎస్ ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి

**శివ్వంపేట, డిసెంబర్ 6 జనంసాక్షి :** మండల పరిధిలోని పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న పీఏసీఎస్ ఛైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి రూ. 5వేల నగదును పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి చేతులమీదుగా శుక్రవారం ఆర్థికసాయం అందజేయించారు. ఇకముందు కూడా బాధిత కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని వెంకట్ రాం రెడ్డి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు మైసయ్యయాదవ్, తాటికొండ నర్సింలుగౌడ్, మన్నె లక్ష్మణ్, తూప్రాన్ వీరేశ్, అక్కమొళ్ల యాదగిరి, నర్సింహాచారీ, ఎండి జావీద్, మహేశ్, కృష్ణ, సుంక వెంకటేశ్, కుమ్మరి ఆంజనేయులు, నాగరాజు, పద్మాకర్, వీరాచారీ, షేక్ హుస్సేన్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.



# పలు గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 6( జనం సాక్షి ):** కొల్చారం మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారం రంగంపేట సంగాయిపేట, చిన్న గన్ పూర్, యనగండ్ల గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో అంబేద్కర్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. చిన్నగన్పూర్లో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అఖిలపక్షం ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడారు. ఎనగండ్ల గ్రామంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు మంజుల కాసినాథ్, మాజీ



ఉపసర్పంచ్ సుమలత బాబు, రంగంపేట సొసైటీ డైరెక్టర్ ప్రవీన్ రెడ్డి, కమిటీ సభ్యులు పి. లక్ష్మణ్, కే రాజు, కే శ్రీశైలం, బి సుధాకర్, సత్యఓ, భూమయ్య, మల్లేష్, బుజయ్య,శేఖర్, నవీన్,రవి తదితరులు పాల్గొన్నారు.

సంగాయిపేట లో మహనీయునికి నివాళు లర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, తాజా వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా అల్లి ప్రసాద్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 6 (జనం సాక్షి ):** కొల్చారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రంగంపేట గ్రామ వాసి అయిన అల్లి ప్రసాద్ (చందు) నియామక మయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి



మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లి ప్రసాద్, ( చందు) ను ఘనంగా సన్మానించి వారికి శాలువా కప్పి స్వీట్లు పంచారు. ఎన్నుకోబడిన అల్లి చందు మండలంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు సూచించారు.

# జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాని బాబు



## 1640 ఓట్లతో ఓపెన్ క్యాటగిరిలో ఘన విజయం

**చేర్యాల (జనంసాక్షి)** ఆకునూర్ గ్రామానికి చెందిన అందే నాని బాబు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సమీప అభ్యర్థిపై 1640 ఓట్ల మెజార్టీతో జనగామ జిల్లా ఓపెన్ క్యాటగిరిలో ఘన విజయం సాధించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలియజేశారు.సహకరించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి సహకరించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు మిత్రులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.

# స్వయం శక్తితో వృద్ధిలోకి రావాలి

## మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**యువత స్వయం శక్తితో వృద్ధిలోకి రావాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆర్డీవో రవీందర్ అన్నారు.గిరిజన యువకుడు బోయిన్ పల్లి మాజీ సర్పంచ్ రమేష్ సింగారం చౌరస్తాలో నెలకొల్పిన పెయింట్,ఎలక్ట్రికల్ దుకాణాన్ని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వశక్తితో ఆర్థికంగా రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి,బి ఆర్ ఎస్



మండల అధ్యక్షుడు వేపూర్ రాములు ,బి ఆర్ ఎస్ నాయకులు చెన్నారెడ్డి,పి.రాములు మాజీ ఉపసర్పంచ్ కరినోల్ల బలరాం, సింగారం టిఆర్ఎస్ నాయకుడు కుర్వ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# జూపల్లి భాస్కర్ రావు యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులు నోట్ పుస్తకాలు పంపిణీ

**చారకొండ, డిసెంబర్ 6 (జనంసాక్షి)** మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులందరికి నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కు ప్రతి నెల రూ. 5వేలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్, రాములుయాదవ్, నిరంజన్, మహిపాల్, నజీర్, సంజీవ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ వికలాంగులకు చేయూత

**సంగారెడ్డి డిసెంబర్ 6( జనం సాక్షి ) :** ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు చేతనిచ్చారు. శుక్రవారం పటాన్చెరు బ్లాక్ ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ పౌడర్ డాక్టర్ కే. శ్రీనివాస్ చేతుల మీదుగా వికలాంగులకు టిఫిన్ బాక్స్ లు అందజేశారు. కార్యక్రమంలోమండల విద్యాధికారి నాగేశ్వర నాయక్ , ప్రత్యేక అధికారి అమిత్ ప్రేమ్, రవి పాల్గొన్నారు.



# ప్రపంచంలో సనాతన ధర్మమే ఉన్నతమైనది

**శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్**

**శ్రీసోమేశ్వరాలయం వద్ద అన్నదాన సత్రం నిర్మాణానికి అంకురార్పణ**



**శివ్వంపేట డిసెంబర్ 5 (జనంసాక్షి) :** ఈ భూ ప్రపంచంలో హిందూ సనాతన ధర్మమే ఉన్నతమైనదని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీగురుపీఠం ట్రస్ట్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని పురాతన సోమేశ్వరాలయం వద్ద స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్ - అంజమ్మ దివంగత దంపతుల జ్ఞాపకార్థంగా ప్రసాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన అన్నదానం సత్రం నిర్మాణానికి శుక్రవారం ఆలయ అర్చకులు శాస్త్రుల రాజశేఖర శర్మతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు మారుపేరుగా నిలుస్తున్న ఈ గ్రామంలో ఆదరణకు నోచుకోని గణపతి పార్వతి సమేత సోమేశ్వరాలయం అభివృద్ధికి దాతలు, గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి మా వంతుగా ప్రసాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ, సహకారాలను అందిస్తామన్నారు. అంతకుముందు శివకుమార్ గౌడ్ స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, కములయ్యగారి సత్యనారాయణ, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, వెంకటేష్, విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది రాజేందర్, చిన్నరెడ్డి గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెమీ క్రీస్తమస్ వేడుకలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే



నర్వ (జనంసాక్షి): నర్వ మండల పరిధిలో బేక్కర్ పల్లి గ్రామంలో యంబి చర్చ్ నందు,నూతన కమిటీ ఆధ్వర్యంలో.సెమీ క్రిస్తమ్మస్ వేడుక కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్.వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగ హాజరైయ్యారు.దైవజనులకు క్రిస్తమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్స్ కు ఇందిరమ్మ ఇండ్లు సమాధుల స్థలాలు,క్రిస్టియన్ సమాజానికి సంబందించిన ప్రభుత్వ అన్ని రకాల బెనిఫిట్స్ తప్పకుండ ఇస్తానని తెలిపారు.ఇవేడుకలో నూతన కమిటీ కార్యవర్గం,పాస్టర్స్ కు క్రిస్మస్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మక్తల్ పొలాసమాజ కార్యవర్గం చేర్మెన్ ఈ,ప్రసాద్,వైస్ చేర్మెన్ ఎస్ఎస్ రాజులూ,యాత్ కమిటీ చేర్మెన్, చంద్రశేఖర్. పాస్టర్ నెహమ్య కర్రెమ్ పెద్ద అంజప్ప జుట్ల అంజప్ప గొలపల్లి నారాయణ సంఘ సభ్యులు ఆయా గ్రామాల క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి కప్ క్రీడల పట్ల అవగాహన కార్యక్రమం



**ఉర్కొండ డిసెంబర్ 6 ( జనం సాక్షి) :** ముఖ్యమంత్రి కప్ 2024 ఆటల పోటీలు నిర్వహణ నిమిత్తం ఊర్కొండ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణయ్య అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పీ డి, పి ఈ టి లకు సూచనలు సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు తహసిల్దార్ రాంకోటి ,లక్ష్మణ్ నాయక్(ఎంపీఓ), ఎస్సై వీరబాబు, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## సిపిఎం మూడో మహాసభల పోస్టర్ విడుదల

**అచ్చంపేట డిసెంబర్ 6 జనం సాక్షి:** పట్టణంలో జరుగుచున్న నాగర్ కర్నూల్ జిల్లా సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభల గోడపత్రికను అచ్చంపేట పట్టణంలో పార్టీ జిల్లా కార్యదర్శి వి పర్వతాలు విడుదల చేశారు. అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా మూడవ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా గత మూడు సంవత్సరాలు చేసిన ఉద్యమాలు భవిష్యత్తు కర్తవ్యాలు సమీక్ష చేసుకొని రాబోయే కాలంలో రైతాంగం కూలీలు కార్మికులు పక్షాన బలమైన ఉద్యమాలు పోరాటాలు నిర్వహణకు కార్యాచరణ రూపొందించబోతున్నామని వారు అన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మొట్టమొదటిసారిగా అచ్చంపేట ప్రాంతంలో ఈ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కార్మికులు, కర్షకులు, మేధావులు తరాలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. పోస్టర్ విడుదల చేస్తున్న కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ బి రాములు నాగరాజు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**వనపర్తి టౌన్ డిసెంబర్ 06( జనంసాక్షి) :** భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఆగపోగుల చాణక్య ఆధ్వర్యంలో పట్టణంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు బండారి కుమారస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా సీనియర్ నాయకులు ద్వారాపోగు నారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు,మామిళ్ళపల్లి రాయన్న సాగర్, నవీన్ చారి,పట్టణ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్,%శీఎ౩% మోర్చా జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, జిల్లా ఐటీ సెల్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, పట్టణ కార్యదర్శి కడమంచి శివ,అంజి,శివ, అనిల్ చారి,హేమ వర్ధన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలు



**రాయికోడు డిసెంబర్ 6 (జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడులో శుక్రవారం అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విఠల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేకును కోసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ఆసుపత్రి వద్ద పలువురు రోగులకు, పాఠశాలల వద్ద విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూరు సొసైటీ చైర్మన్ హనుమంతు,వరము మాజీ ఉపాధ్యక్షులు తుకారాం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బి మారుతి, వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు హుస్నాబాద్ మల్లేష్ ప్రధాన కార్యదర్శి కె శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆబెద్ అలీ, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు మొగిలిగిద్ద మల్లేష్, మాజీ సర్పంచులు హనుమంతు, రవీందర్, గంప చంద్రశేఖర్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి, నాయకులు అనిల్ రెడ్డి, ఓగ్గు రమేష్, హనుమంతరావు, బసవరాజ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగాలం శ్రమించే అన్నదాతకు మళ్ళీ నిరాశే



**న్యాల్‌కల్, డిసెంబర్ 06, (జనం సాక్షి) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయడంలో పూర్తిగా వైపల్యం చెందిందని బారాస మండల యువ అధ్యక్షుడు ఉమేష్ పాటిల్ (హుస్సేన్ నగర్) అన్నారు. శుక్రవారం "జనం సాక్షి"తో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటై దాదాపుగా ఏడాది కావస్తున్న.. ఇదివరకు 4 విడతలుగా రైతులకు రుణమాఫీ చేసిన సంపూర్ణంగా నేటికీ అమలు కాకపోవడం మరి దారుణం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో ఆరుగారం శ్రమించే అన్నదాతలు తీవ్ర నష్టాలకు లోన్ అవుతున్నారని వాపోయారు. మండలంలోని ఆయా బ్యాంకుల పరిధిలోని రైతులు నాలుగవ విడతలు రుణమాఫీ వస్తుందని ఆశించి రూ:2 లక్షలకు పైగా ఉన్న రుణాల (రూ:50000) లోపం ఉన్న వందలాది రైతులు చెల్లించాలని నాలుగవ విడతలో సైతం రుణమాఫీ వర్తించక పోవడంతో వేలాది మంది రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఏకకాలంలో. రూ:2 లక్షల మేర రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అమలు చేయడంలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఎకరాకు 4/8 క్వింటాల లోపే దిగుబడి రావడంతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. ఎకరానికి రూ:30/40 వేలకు పైగా వెచ్చించి సాగు చేశారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే మేఘారెడ్డి నివాళి



**వనపర్తి టౌన్ డిసెంబర్ 06( జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి.మహేష్,పట్టణ అధ్యక్షుడు సి. చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ మండల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి వక్స్ బోర్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

**సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తా..**

**సంవత్సర పాలన సంతృప్తి నిచ్చింది**

**ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి**



**వనపర్తి టౌన్ డిసెంబర్ 6 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలం ఎమ్మెల్యేగా ప్రజలకు చేసిన సేవ సంతృప్తినిచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు రాయితీ, రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు వరి ధాన్యానికి 500 రూపాయలు అదనపు బోనస్ క్వింటాల్ కు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే వనపర్తి లో పలువ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి చే శంకుస్థాపన చేయిస్తానని వివరించారు. వనపర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటు అదనంగా1500 కూడా మంజూరు కానున్నాయి, వనపర్తి జిల్లా కేంద్రంలో 100 కోట్ల తో జేఎన్టీయూ కళాశాల నిర్మాణం జరుగుతుందని, వనపర్తి కోర్టు సముదాయం కోసం 81 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు వనపర్తి అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని వివరించారు.

అసెంబ్లీ సమావేశం తర్వాత కొత్త రేషన్ కార్డులు డిజిటల్ ప్రొఫైల్స్ తో అందిస్తామన్నారు వనపర్తి పట్టణానికి అదనంగా సిఐ 2 రానున్నారని తెలిపారు.ప్రతిపక్ష నాయకులు విమర్శలు మానుకొని మెలగాలని హితవు పలికారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్టపాకుల మహేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర చందర్ కౌన్సిలర్లు బాపనపల్లి వెంకటేష్ విభూది నారాయణ చీర్ల సత్యం సాగర్ నాయకులు ఎల్ఐసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రయోగాలతో వెలుగులోకి తీసుకురావాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్**



**నాగర్‌కర్నూల్ ఆర్సీ డిసెంబర్ 6(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను పరిశోధన, పరిశీలన, ప్రయోగాత్మక, సామర్థ్యాలను వెలికితీయడానికి భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు నూతన డిఇఓ రమేష్ కుమార్ ను కలిసి ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడు నాగరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి వివరించారు. డిఇఓ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అమలుపరుస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు నిర్మాణంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రభుత్వ పాఠశాలాల విద్యార్థులు రాణించేలా గ్రామీణ ప్రాంత ఉన్నత పాఠశాలల నుండే మెరుగైన సలహాలు సూచనలు అందించి భావి శాస్త్రవేత్తలుగా రాణించేందుకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అందుకు అనుగుణంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ఫోరం సభ్యులు జహీర్, నిరంజన్, గోపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి, సెక్టోరల్ అధికారిని శోభారాణి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన బిఆర్‌ఎస్ నాయకులు



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** భారత రాజ్యంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింలు, మాజీ మూడా చైర్మన్ గంజి వెంకన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, నవ కాంత్, రమేష్ నాయక్, వరద భాస్కర్, కిషన్ పవర్, ఇమ్రాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు

## టాస్క్‌ఫోర్స్ టీములు పటిష్టంగా పనిచేయాలి

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు మండల స్థాయిలో పోలీస్, రెవెన్యూ శాఖలతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీమ్ లు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల నుండి ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు డివిజన్ స్థాయిలో డి.ఎస్.పి, ఆర్.డి.ఓ, జిల్లా రవాణా అధికారి సమన్వయం తో నిఘా ఉంచి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గనుల శాఖ, రెవెన్యూ, ఇరిగేషన్, భూగర్భ జల వనరుల శాఖలు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి జిల్లాలో 16 ఇసుక రీచ్ లు గుర్తించి నట్లు, ఇందులో 12 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత ఉందని గనుల శాఖ సహాయ సంచాలకులు వివరించారు. జిల్లాలో వివిధ మండలాలలో గుర్తించిన ఇసుక రీచ్ లను దశల వారీగా పునరుద్ధరించి స్థానిక అవసరాలు, ప్రభుత్వ పనులకు మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గనుల శాఖ అధికారులు ఇసుక అక్రమంగా రవాణా చేస్తు పట్టుకున్న వాహనాలను పెనాల్టీ విధించి స్థానిక తహసీల్దార్ కు అప్పగించాలని, తహశీల్దార్ అట్టి ఇసుకను వేలం ద్వారా విక్రయించాలని అన్నారు. అనుమతి లేకుండా క్వారీలు నడుపుతున్న స్టోన్ క్రషర్ లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని, ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అదనపు ఎస్.పి.రాములు, డి.ఎస్పి వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ నవీన్, గనులు, భూగర్భ శాఖ ఏ.డి.జి.సంజయ్ కుమార్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకటయ్య, టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ ఏ.డి.ఈ. చంద్ర శేఖర్, మండలాల తహశీల్దార్ లు, ఎస్.ఐ లు హాజరయ్యారు.

## బిఇడి కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బిఇడి కళాశాలను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బిఇడి కళాశాలలో ఉన్న సమస్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బిఇడి కళాశాల లో విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. విద్యార్థులకు టాయిలెట్ల ఏర్పాటు కోసం కళాశాల ప్రాంగణంలో నిర్మాణం చేపట్టేందుకు స్థల పరిశీలన చేశారు. టాయిలెట్లు ఏర్పాటు కోసం కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయమని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ని ఆయన ఆదేశించారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**మాజీ కౌన్సిలర్ పాండు రంగారెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి) :** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ కౌన్సిలర్ పాండురంగ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు కృష్ణ వర్ధన్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా పాలమూరు జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటంచేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో దళితమోర్చ నాయకులు కొండయ్య, చెన్నప్ప నాగరాజు, శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, బుచ్చి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, హరికృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.